ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com



RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు





SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 189 శనివారం 27 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-


Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 189 Saturday 27 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-


## ఆపరేషన్ సిందూర్ అమరవీరులను ప్రకటించిన కేంద్రం




- ఆరుగురు అమరవీరుల పేర్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- నేషనల్ వార్ మెమోరియల్ వెబ్‌సైట్‌లో 'రోల్ ఆఫ్ ఆనర్-2025'లో చోటు
- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్
- ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ లోని గ్రానైట్ పలకలపై పేర్లు
- అగ్నివీర్ మురళీ నాయక్ ను అమరవీరుడిగా ప్రకటించిన కేంద్రం

**వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 26 :** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆరుగురు అమరవీరుల పేర్లను కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా వెల్లడించింది. దేశ రక్షణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి వీరమరణం పొందిన ఆ జవాన్ల వివరాలను నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లోని 'రోల్ ఆఫ్ ఆనర్-2025' జాబితాలో చేర్చారు. త్వరలో న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ - మిగతా 2 లో



## వెనెజువెలాకు భారత్ భారీ సాయం

- 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం
- భీష్మ క్యూబ్‌లు, మందులు, 35 టన్నుల సహాయ సామగ్రి
- బయలుదేరిన 41 మంది వైద్య బృందం
- 235కు చేరిన మృతుల సంఖ్య వేలాది మంది గల్లంతు
- వెనెజువెలాకు అండగా ఉంటామని భారత్ హామీ

**వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 26 :** వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు 'ఆపరేషన్ అమిస్తాద్' (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ - మిగతా 2 లో

## ఫిలిప్పీన్స్‌లో మరో భారీ భూకంపం

- 6.5 తీవ్రతతో ప్రకంపనలు
- దక్షిణ ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం
- మిండనావోలో 6.5 తీవ్రతతో ప్రకంపనలు
- ఎత్తైన ప్రాంతాలకు పరుగులు తీసిన ప్రజలు




**వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 26 :** దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని మిండనావో ప్రాంతంలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం, - మిగతా 2 లో

### ఎస్ఐఆర్‌కు ఏడాది పూర్తి

## 6 కోట్ల ఓట్లు తొలగింపు

- కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు ఏడాది పూర్తి
- ప్రక్షాళనలో భాగంగా దాదాపు 6 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించిన ఈసీ
- బిహార్‌లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం




**వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 26 :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియకు ఏడాది పూర్తయింది. ఈ ప్రక్షాళనలో భాగంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 6 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఈ భారీ తొలగింపులపై ప్రతిపక్షాలు, ఎన్నికల సంఘం మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో మూడో దశ ప్రక్షాళన కొనసాగుతోంది.గత ఏడాది జూన్ 24న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. బిహార్‌లో ఈ ప్రక్రియ ద్వారా ఏకంగా 65 లక్షల ఓట్లను తొలగించారు. అయితే, పత్రాలు లేవన్న నెపంతో, అధికార బీజేపీకి మేలు చేసేందుకే ఎన్నికల సంఘం ఈ చర్యలకు పాల్పడుతోందని ప్రతిపక్షాలు, సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. కానీ, ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఏకగ్రీవ తీర్పుతో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ రివిజన్ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైనదేనని స్పష్టం చేసింది. అయితే, ఈ ఓట్ల తొలగింపు ప్రభావం సంక్షేమ పథకాలపై - మిగతా 2 లో

### డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం

# సమిష్టి పోరాటం అవసరం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అవగాహనతోనే మాదక ద్రవ్యాల నియంత్రణ సాధ్యం
- ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా డ్రగ్స్‌పై పోరాడాలి
- మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం-ప్రజలు కలిసి పనిచేయాలి
- డ్రగ్స్ సమాజాన్ని, కుటుంబాలను నాశనం చేస్తాయన్న సీఎం



**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 26 :** సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను - మిగతా 2 లో

### తెలంగాణ ప్రభుత్వ కొత్త

## సీఎస్‌గా సంజయ్ జాజు


2 లో

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఈ నెల 30తో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం పూర్తి
- 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు
- ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు
- జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చిన సంజయ్ జాజు



### ప్రభుత్వానికి విజయశాంతి

## కీలక ప్రతిపాదన

- ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ కాలేజీలు కనీస ప్రమాణాలు పాటించాలన్న విజయశాంతి
- చాలా కాలేజీల్లో వసతులు లేవన్న విజిలెన్స్ నివేదికను గుర్తుచేసిన ఎమ్మెల్సీ
- ప్రమాణాలు పాటించని కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 26 :** తెలంగాణలోని ప్రైవేట్ కాళాశాలల యాజమాన్యాలు ఫీజులు వసూళ్లతో పాటు, కనీస విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి - మిగతా 2 లో



### ఏపీలో నేటి నుంచి

## భారీ వర్షాలు

- ఏపీఎస్డీఎంఏ అలర్ట్
- వాతావరణ మార్పుల ప్రభావంతో ఏపీలో రేపటి నుంచి భారీ వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు
- పలు కోస్తా, రాయలసీమ జిల్లాల్లో రానున్న రెండు రోజులు వర్ష ప్రభావం
- ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 26 :** వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నేటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. - మిగతా 2 లో

### బులియన్ మార్కెట్‌లోకి

## 'జొన్నగిరి' గోల్డ్



- ఏపీ మ్యాప్‌తో మెరుస్తున్న 24 క్యారెట్ల స్వచ్ఛత
- కర్నూలు షరాఫ్ బజార్‌లో అమ్మకానికి జొన్నగిరి బంగారు బిస్కెట్లు
- 50, 100, 500 గ్రాముల బరువుల్లో అందుబాటులోకి తీసుకొచ్చిన 'జియో మైసూర్'
- 500 గ్రాముల బిస్కెట్‌పై ఏపీ మ్యాప్

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 26 :** కర్నూలు జిల్లా జొన్నగిరిలో ఉత్పత్తి అయిన స్వచ్ఛమైన బంగారం బులియన్ మార్కెట్లోకి వచ్చేసింది. 'జియో మైసూర్' సంస్థ తవ్వకాల్లో వెలికితీసిన ఈ బంగారు బిస్కెట్లు కొనుగోలుదారులకు అందుబాటులోకి వచ్చాయి. కర్నూలు నగరంలోని జ్యువెలరీ దుకాణాల్లో ఈ జొన్నగిరి బంగారం కనువిందు చేస్తోంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు - మిగతా 2 లో

### యువత భవిష్యత్తు కోసం

## డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం
- డ్రగ్స్‌పై పోరాటం యువత భవిష్యత్తు కోసమే అని గుర్తించాలి
- డ్రగ్స్ బాధితులు తిరిగి జీవితాలు నిర్మించుకోవడానికి సహాయం చేస్తామన్న సీఎం చంద్రబాబు
- యువశక్తే దేశానికి పెట్టుబడి
- డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత



**వార్త సంధ్య, అమరావతి, జూన్ 26 :** డ్రగ్స్‌పై జరుగుతున్న పోరాటం అంతిమంగా మన యువత కోసం, వారి కలలు, ఆరోగ్యం, భవిష్యత్తు కోసమేనని గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చంద్రబాబు పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదం మోపడానికి, ఇందుకు బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి సాధ్యమైన మద్దతును అందిస్తూ, వారు గౌరవంగా కోలుకుని, జీవితాలను తిరిగి నిర్మించుకోవడానికి సహాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కేంద్రమనేది ఇక గత చరిత్ర అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మాదకద్రవ్యాల అక్రమ రవాణా పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ, కోలుకోవాలని ఆశించే వారికి ఒక భరోసాలా నిలుస్తూ ప్రతి కుటుంబానికి సురక్షితమైన భవిష్యత్తును అందిస్తుందని వెల్లడించారు.యువశక్తే దేశానికి పెట్టుబడి, గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ - మిగతా 2 లో

# సంపాదకీయం

## పగబట్టిన ప్రకృతి!



శతాబ్ద కాలంలో ఎన్నడూ చవిచూడని పెను ఉత్పాతం గురువారం (స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి) వెనెజులాపై విరుచుకుపడింది. సెకన్ల వ్యవధిలో రెండుసార్లు వచ్చిన భూకంపాలు-- మొదట రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో, అటుపై 7.5 తీవ్రతతో--ఆ దేశాన్ని కాటేశాయి. వెంటవెంటనే ఇంత తీవ్రతతో భూకంపాలొస్తే జన నష్టం, ఆస్తి నష్టం అపారంగా ఉండే అవకాశాలుంటాయి. అటుపై వరసగా 30 సార్లు ప్రకంపనలు వచ్చాయంటే అదెంత భయానకమో ఊహించవచ్చు. దీంతోపాటే అమెరికాలోని కాలిఫోర్నియాలో, జపాన్‌లో సైతం భూకంపాలు రావటం ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని భయపెట్టింది. వీటికితోడు కశ్మీర్‌లో కూడా స్వల్పంగా భూమి కంపించింది. భూ అంతర్భాగంలో ఏదో చోటు చేసుకోవటం వల్లే ఇలా జరిగిందన్న ఆందోళన కలిగినా ఇవి యాదృచ్ఛికమైనవేనని శాస్త్రవేత్తలు తేల్చారు. జపాన్‌లో ఎప్పుడూ భూకంపాల తాకిడి ఎక్కువ గనుక అక్కడ కూడా 7.2 తీవ్రతతో భూకంపం వచ్చినా పెద్దగా నష్టం కలగలేదు. ఇక వెనెజులా భూకంపానికి సంబంధించి అధికారిక లెక్కల ప్రకారం ఇంత వరకూ మృతుల సంఖ్య వందల్లోనే ఉన్నా... శిథిలాలు తొలగించాక ఇది వేలల్లోకి చేరినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే భూకంపాలు రావటంతో తప్పించుకునే వ్యవధి లేక చాలామంది శిథిలాల్లో చిక్కుకున్నారు. పీడ పోకుండానే పిశాచం పట్టుకున్న చందాన వెనెజులా వరస కష్టాలు ఎదుర్కొంటున్నది. ఈ ఏడాది జనవరిలో అమెరికా మెరైన్ దళాలు దాడి చేసి దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అపహరించి తమ దేశానికి తరలించాయి. ఇప్పుడు మదురోపై విచారణ ప్రహసనం నడుస్తోంది. అంతకు చాన్నాళ్ల ముందే అమెరికా ఆంక్షల చట్రంలో ఊపిరాడని దేశ ఆర్థిక వ్యవస్థ 2013 తర్వాత మరింత దెబ్బ తింది. చమురు నిల్వల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉన్న వెనెజులా అమెరికా పీడ లేకుంటే అత్యంత సంపన్నవంతమైన దేశంగా నిలిచేది. కానీ భారీ ద్రవ్యోల్బణం, అవినీతి, అమెరికా ఆర్థిక ఆంక్షల పర్యవసానంగా దాని జీడీపీ 80 శాతం పడిపోయింది. ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్యూజ్ నేతృత్వంలోని ప్రభుత్వం అమెరికా కను సన్నల్లో నడుస్తోంది. దీర్ఘకాలంగా ఉన్న 24,000 కోట్ల డాలర్ల రుణ చెల్లింపును పునర్వ్యవస్థీకరించాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్)ను ఆ దేశం కోరింది. ఈ రెండు భూకంపాలవల్లా దేశ ఆర్థికవ్యవస్థకు దాదాపు పదివేల కోట్ల డాలర్ల వరకూ నష్టం సంభవించి ఉండొచ్చని అమెరికా భౌగోళిక సర్వే అంచనా వేస్తోంది. ఆంక్షల వల్ల దశాబ్దాలుగా మౌలిక సదుపాయాల్ని మెరుగుపరచటం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. వంతెనలూ, రోడ్లు, ఆసుపత్రులు, విద్యుత్ గ్రిడ్‌లు కాలం చెల్లినవి కావటంతో అవి భూకంపం తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇతరేతర విపత్తులు ముందస్తు సూచనలు అందించి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లడానికి వీలుగా మనిషికి కొద్దిపాటి వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు ఎలాంటి సూచనా అందించవు. ఏం జరిగిందో గ్రహించే లోగానే శిథిలాల గుట్టలతో భీతావహుల్ని చేస్తాయి. ఈసారి కొంత నయం. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్‌లో ఉండే యాక్సెలెరోమీటర్ అనే సెన్సర్ అయిదు, పది సెకన్ల ముందు హెచ్చరించటంతో చాలామంది అప్రమత్తమై భారీ భవంతులనుంచి దూరం జరిగి ప్రాణాలు కాపాడుకున్నారు. భూకంపం బయలు దేరినప్పుడు మొదట విడుదలై శరవేగంతో విస్తరించే పీ--వేవ్స్ (ప్రాథమిక తరంగాలు)ను ఆ సెన్సర్ పసిగడుతుంది. ఒకే ప్రాంతంలో అనేక ఫోన్లు ఈ పనిచేసినప్పుడు గూగుల్ క్లౌడ్ సర్వర్‌లోని అల్గారిథమ్ వెనువెంటనే అన్ని ఫోన్లకూ హెచ్చరిక సందేశాన్ని విడుదల చేస్తుంది. 'భూకంపాల క్రియాశీల దశ'లోకి భూమి చేరుకుని ఉండొచ్చని పదేళ్లక్రితం భూభౌతిక శాస్త్రవేత్తలు అనుమానాలు వ్యక్తం చేశారు. దానిపై ఇంతవరకూ నిర్ధారణగా చెప్పిందేమీ లేదుగానీ...దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రపంచ దేశాలన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవటం మేలు. జపాన్ ఈ విషయంలో చాలా ముందంజలో ఉంది గనుక, ఇతర దేశాలు దాన్ని అనుసరించాలి. అలాగే ప్రకృతికి చేటుతెచ్చే విధానాలు కట్టిపెట్టాలి. ఉన్నంతలో పర్యావరణహిత విధానాలు అనుసరిస్తే ఇలాంటి విపత్తులకు ఆస్కారం తక్కువ ఉంటుంది.

## ఏపీలో నేటి నుంచి భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి -** విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... నేడు ఉత్తరాంధ్ర, కాకినాడ, కోనసీమ, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందన్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా రానున్న కొద్దిరోజుల పాటు ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తన నివేదికలో పేర్కొంది.ఆదివారం (జూన్ 28) కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలకు ఆస్కారం ఉందని అధికారులు వివరించారు. వర్షాలు, ఈదురు గాలుల సమయంలో ప్రజలు చెట్లు, హోర్డింగ్‌ల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, రైతులు, పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## ఫిలిప్పీన్స్‌లో మరో భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి -** శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో ఈ శక్తివంతమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో భయాందోళనకు గురైన తీరప్రాంత ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి, ముందుజాగ్రత్త చర్యగా ఎత్తైన ప్రదేశాలకు పరుగులు తీశారు.అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్), జర్మన్ రీసెర్చ్ సెంటర్ (జీఎఫ్‌జెడ్) నివేదికల ప్రకారం, దవావో రీజియన్‌లోని సారంగానికి 34 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో సుమారు 42 నుంచి 52 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం ధాటికి దవావో నగరంలోని భవనాలు కంపించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే, ఈ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు ప్రస్తుతానికి ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు.ఇదే ప్రాంతంలో జూన్ 8వ తేదీన 7.8 తీవ్రతతో సంభవించిన పెను భూకంపం నుంచి ప్రజలు ఇంకా కోలుకోకముందే తాజాగా మరోసారి ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఇటీవలి విపత్తు కారణంగా 81 మంది ప్రాణాలు కోల్పోగా, 1,300 మందికి పైగా గాయపడ్డారు. సుమారు 16 లక్షల మంది ఈ ఘటనతో ప్రభావితులయ్యారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' జోన్‌లో ఉన్న ఫిలిప్పీన్స్‌లో ఇటువంటి భూకంపాలు సంభవించడం సర్వసాధారణం.

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం


**మొదటిపేజీ తరువాయి -** సామగ్రిని పంపింది.ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు.అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు. వెనెజువెలాలో బుధవారం నిమిషం వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో ఇప్పటివరకు 235 మంది మృతి చెందారు. 1,500 మందికిపైగా గాయపడ్డారు. వేలాది మంది ఇంకా గల్లంతైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. రాజధాని కరాకస్, లా గువైరా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రెజిల్, మెక్సికో, అర్జెంటీనా తదితర దేశాలు కూడా సాయాన్ని ప్రకటించాయి.

## డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం సమిష్టి పోరాటం అవసరం

**మొదటిపేజీ తరువాయి -** పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## యువత భవిష్యత్తు కోసం - డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**మొదటిపేజీ తరువాయి -** నిర్మాణమే లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన మానవ వనరులైన యువశక్తి భగ్నం కాకుండా, రాబోయే తరాల అభివృద్ధికి వారిని ఒక పెట్టుబడిగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్మెంట్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫెరెంట్లీ ఏబుల్డ్, ట్రాన్స్జెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ శాఖ, ఈగల్ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా నేడు(శుక్రవారం) స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాదకద్రవ్యాల జోలికి ఎవరూ పోకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ యాంటీ నార్కోటిక్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు 3.5 నుంచి 4 కోట్ల మంది గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని, ముఖ్యంగా 13 నుంచి 18



సంవత్సరాల వయసు వారు ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారని హోం మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో కష్టాలకోర్చి, తమ స్థాయికి మించి పిల్లలను హాస్టల్స్‌లో ఉంచి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను యువత అపహాస్యం చేయవద్దని కోరారు.గంజాయి రవాణా, సాగును అరికట్టడానికి 450 మంది సిబ్బందితో పనిచేస్తున్న 'ఈగల్' టాస్క్ ఫోర్స్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని మంత్రి అనిత కొనియాడారు. గంజాయి లేదా డ్రగ్స్ రవాణా చేసినా, దగ్గర పెట్టుకున్నా, కన్స్యూమ్ చేసినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. పట్టుబడితే కనీసం ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి లేదా డ్రగ్స్ అమ్మకాలు, రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1972 నెంబర్‌కు డయల్ చేసి సమాచారం అందించాలని హోం మంత్రి పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీ సూర్యకుమారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా, 20 పాయింట్స్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్, ఎస్పీ ఈగిల్ కె. నగేష్ బాబు, జి. స్వరూపారాణి, రాష్ట్ర స్థాయి సమన్వయ సంస్థల చైర్ పర్సన్ ఉమారాణి, దేవి ఇన్స్టిట్యూషనల్ సొసైటీస్ చైర్ పర్సన్ దేవి, స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## బులియన్ మార్కెట్‌లోకి 'జొన్నగిరి' గోల్డ్

**మొదటిపేజీ తరువాయి -** ఈ బంగారు ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే తొలి బంగారు బిస్కెట్లను ఆయన ఆవిష్కరించారు. కర్నూలు ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తులకు సీఎం స్వయంగా ఈ బిస్కెట్లను అందజేశారు. తొలి స్వదేశీ, స్థానిక బంగారు బిస్కెట్లను అందుకోవడంపై స్థానిక జ్యువెలరీ వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.జియో మైసూర్ సంస్థ ఈ బిస్కెట్లను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. మార్కెట్లో ఇవి 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బరువుల్లో లభిస్తున్నాయి. ముఖ్యంగా 500 గ్రాముల బిస్కెట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ బిస్కెట్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ్యాప్‌ను ప్రత్యేకంగా ముద్రించారు. అలాగే 'జొన్నగిరి గోల్డ్ మైన్' అనే పేరుతో పాటు స్వచ్ఛతను తెలిపే '999' నంబర్‌ను కూడా అచ్చు వేశారు. ఇది 24 క్యారెట్ల స్వచ్ఛతను కలిగి ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం ఈ 500 గ్రాముల బిస్కెట్ విలువ సుమారు రూ.75 లక్షలకు పైనే ఉంటుంది. స్థానికంగా బంగారం ఉత్పత్తి కావడం మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. 'మన దేశంలో బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇందుకోసం ఏటా వేల కోట్లు వెచ్చించి విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్నాం. ఇప్పుడు జొన్నగిరి గనుల ద్వారా స్థానికంగానే బంగారం లభిస్తోంది. దీంతో విదేశీ దిగుమతులపై ఆధారపడటం కొంతమేర తగ్గుతుంది. దీనివల్ల మన విదేశీ మారకద్రవ్యం దేశం దాటి పోదు. అంతిమంగా మన రూపాయి విలువ మరింత బలపడుతుంది' అని వ్యాపారులు అంటున్నారు.ఈ బంగారం స్థానికంగానే ఉత్పత్తి అవుతోంది. అయినప్పటికీ ప్రస్తుతానికి ప్రభుత్వ పరంగా దీనిపై ఎలాంటి పన్ను రాయితీలు లేవు. మార్కెట్లో విదేశీ బంగారానికి ఏ విధమైన పన్నులు వర్తిస్తాయో, దీనికి కూడా అవే వర్తిస్తాయి. కస్టమ్స్ డ్యూటీ, దిగుమతి సుంకం, జీఎస్టీ అన్నీ కలుపుకుని ఈ బిస్కెట్లను విక్రయిస్తున్నారు. నాణ్యతలో మాత్రం ఇది విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి ఏమాత్రం తీసిపోదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రాయలసీమ ప్రాంతం విలువైన ఖనిజ సంపదకు పెట్టింది పేరు. ఉమ్మడి అనంతపురం జిల్లా వజ్రకరూరులో వజ్రాలు లభిస్తున్నాయి. ఇప్పుడు కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారం వెలికితీస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలులో ఒక స్పెషల్ ఎకనామిక్ జోన్ లేదా 'జ్యువెలరీ క్లస్టర్' ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఈ క్లస్టర్ ఏర్పాటైతే వేలాది మంది స్థానిక స్వర్ణకారులకు, కార్మికులకు ఉపాధి



అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది."మన జొన్నగిరిలో ఉత్పత్తి అయిన బంగారు బిస్కెట్లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారంతో పోలిస్తే ఈ స్థానిక బంగారం నాణ్యతలో ఏమాత్రం తీసిపోదు. స్థానికంగానే బంగారం దొరుకుతుండటంతో విదేశీ దిగుమతులు తగ్గుతాయి. మన విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది, రూపాయి బలపడుతుంది. పన్నులపరంగా చూస్తే ప్రస్తుతం విదేశీ బంగారానికి వర్తించే దిగుమతి సుంకం, జీఎస్టీ అన్నీ కలిపే దీన్ని విక్రయిస్తున్నాం.

## ఆపరేషన్ సిందూర్ అమరవీరులను ప్రకటించిన కేంద్రం

**మొదటిపేజీ తరువాయి -** స్మారకంలో ప్రత్యేక శిలాఫలకాలపై వారి పేర్లను శాశ్వతంగా చెక్కనున్నారు.'ఆపరేషన్ సిందూర్'లో భారత సైన్యానికి చెందిన ఐదుగురు, భారత వైమానిక దళానికి చెందిన ఒకరు వీరమరణం పొందారు. వీరిలో సుబేదార్ మేజర్ పవన్ కుమార్ (10 ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్), రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ (4వ బెటాలియన్, జమ్మూ కశ్మీర్ లైట్ ఇన్‌ఫాంట్రీ), లాన్స్ నాయక్ దినేశ్ కుమార్ (5 ఫీల్డ్ రెజిమెంట్), హవిల్దార్ సునీల్ కుమార్ సింగ్ (237 ఫీల్డ్ వర్క్‌షాప్), అగ్నివీర్ మురళీ నాయక్ (851 లైట్ రెజిమెంట్), భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్ ఉన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరి సేవలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించింది.ఈ అమరవీరుల్లో రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్‌కు మరణానంతరం దేశంలోని మూడో అత్యున్నత యుద్ధ పురస్కారమైన 'వీర చక్ర'ను ప్రకటించారు. అలాగే భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్‌కు 'వాయుసేన మెడల్' ప్రదానం చేశారు. ఇటీవల రాష్ట్రపతి భవన్‌లో జరిగిన రక్షణ పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ తల్లిదండ్రులు వీరచక్రను అందుకున్నారు. దేశ రక్షణలో చూపిన అసాధారణ ధైర్యానికి గుర్తింపుగా ఈ పురస్కారాలను కేంద్రం ప్రకటించింది.ఈ ఆరుగురిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అగ్నివీర్ మురళీ నాయక్ పేరు ఉంది. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందినవారు. 2022లో అగ్నివీర్‌గా భారత సైన్యంలో చేరిన మురళీ నాయక్ తొలుత పంజాబ్, అసోంలో విధులు నిర్వహించారు. అనంతరం జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా పాకిస్థాన్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో వీరమరణం పొందారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన యువ సైనికుడు దేశం కోసం ప్రాణత్యాగం చేయడం అప్పట్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై వైమానిక, సైనిక దాడులు నిర్వహించింది. ఉగ్రవాద మౌలిక సదుపాయాలనే లక్ష్యంగా చేసుకుని భారత సాయుధ దళాలు ఈ ఆపరేషన్‌ను అత్యంత వ్యూహాత్మకంగా అమలు చేశాయి.ఈ సైనిక చర్యలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదసిర్ అహ్మద్ వంటి మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులతో పాటు వంద మందికిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్రం వెల్లడించింది. భారత సైన్యం చేపట్టిన ఈ దాడులతో పాకిస్థాన్ తీవ్ర ఒత్తిడికి లోనైంది. అనంతరం ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయిలో చర్చలు జరిగాయి. ఆ చర్చల ఫలితంగా 2025 మే 10 నుంచి సరిహద్దులు, గగనతలంలో కాల్పుల విరమణకు ఇరుదేశాలు అంగీకరించాయి.ఇప్పటి వరకు 'ఆపరేషన్ సిందూర్'లో వీరమరణం పొందిన జవాన్ల వివరాలను అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా నేషనల్ వార్ మెమోరియల్ వెబ్‌సైట్‌లో వారి పేర్లను 'రోల్ ఆఫ్ ఆనర్-2025'లో చేర్చడంతో ఈ ఆరుగురు అమరవీరుల త్యాగానికి దేశం అధికారిక గుర్తింపు ఇచ్చినట్టైంది. త్వరలో జాతీయ యుద్ధ స్మారకంలోని శిలాఫలకాలపై వారి పేర్లు శాశ్వతంగా చెక్కనుండటంతో భారత సైనిక చరిత్రలో వారి సేవలు చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఈ వీరజవాన్లకు యావత్ దేశం మరోసారి ఘనంగా నివాళులర్పిస్తోంది.

## ఎస్ఐఆర్‌కు ఏడాది పూర్తి, 6 కోట్ల ఓట్లు తొలగింపు

**మొదటిపేజీ తరువాయి -**

కూడా పడుతోంది. బంగాల్, బిహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల డేటాను సామాజిక భద్రతతో అనుసంధానం చేయడంతో, ఓటు హక్కు కోల్పోయిన వారు ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమవుతున్నారు.ఈ భారీ ప్రక్షాళన కార్యక్రమం ప్రాముఖ్యతను గుర్తిస్తూ, దీనిని ఎన్‌సీఈఆర్‌టీ సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల్లో కూడా చేర్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులను తొలగించడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని అందులో వివరించారు. ఇక గత ఏడాది అక్టోబరు 27న ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో దశ ప్రారంభమైంది. దీని ద్వారా ఈ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను ఏకంగా 10.2 శాతం మేర కుదించారు. ప్రక్షాళనకు ముందు 50.99 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య 45.81 కోట్లకు పడిపోయింది. అంటే 5.18 కోట్లకు పైగా పేర్లను తొలగించారు. ఇందులో మరణించిన 66,88,000 మంది పేర్లను జాబితా నుంచి తీసేశారు. అత్యధికంగా యూపీలో 25.47 లక్షలు, బంగాల్‌లో 24.16 లక్షల మంది చనిపోయిన వారి ఓట్లను తొలగించారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత మరో 63.16 లక్షల పేర్లను డిలీట్ చేశారు.ప్రస్తుతం (ఎస్ఐఆర్) ప్రక్రియ మూడో దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 14న మూడో దశ సవరణ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏకంగా 36.73 కోట్ల మంది ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం నిశితంగా పరిశీలిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ మూడో దశ సవరణ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.బంగాల్‌లోని మాల్దాలో ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొన్న ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన అప్పట్లో యావత్ దేశాన్ని కుదిపేసింది. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ ఆందోళనకారులు ఈ చర్యకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరగా, అందుకు అనుమతి నిరాకరించడంతో అధికారులను నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను నిర్బంధం నుంచి విడిపించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ విషయంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సైతం మండిపడింది. ఇది దురదృష్టకర పరిణామమని ఆవేదన వ్యక్తం చేసింది. దీన్ని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిగా పేర్కొంది. బంగాల్‌లో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలాయని వ్యాఖ్యానించింది. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బందించాయని, ఆ రోజు అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని స్వయంగా సీజేఐ వెల్లడించారు.

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా కొనసాగుతున్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజును ప్రభుత్వం నియమించింది.కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజును తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రధాన కార్యదర్శి పోస్టుకు సంజయ్ జాజుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ పేరును కూడా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. చివరికి సంజయ్ జాజు వైపే ఆయన మొగ్గు చూపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, కేంద్ర సర్వీసు నుంచి ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చారు. ప్రారంభంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సబ్ కలెక్టర్‌గా, పశ్చిమగోదావరి కలెక్టర్‌గా, హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా పని చేశారు. 2014 నుంచి కేంద్ర సర్వీసులో ఉన్నారు. సంజయ్ జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు.పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సంజయ్‌జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. సీఎంవోలోని స్పీడ్ విభాగం సీఈవోగా, పరిశ్రమలు-పెట్టుబడుల విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. కాగా సీఎస్‌గా పదవీ విరమణ చేయనున్న కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియమించనున్నారు.మరోవైపు రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. చేనేత హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియామకమయ్యారు. విపత్తు నిర్వహణ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియామకం కాగా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.జీఏడీ ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్, హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె.చంద్రకళ, చేనేత, హస్తకళల జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా బి.అజిత్ రెడ్డి, టీజీ రెడ్కో వీసీఎండీగా ముషారఫ్ అలీ ఫారుఖీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా కె.గంగాధర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా టి.వెంకన్న, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్ నియమితులయ్యారు.

## ప్రభుత్వానికి విజయశాంతి కీలక ప్రతిపాదన

**మొదటిపేజీ తరువాయి -** సారించేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సీనియర్ నేత విజయశాంతి డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను ఆయా కళాశాలల్లో విద్యా నాణ్యత, ప్రమాణాల అమలుతో ముడిపెట్టాలని ఆమె సూచించారు.ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఆదేశాలను విజయశాంతి స్వాగతించారు. అయితే, ప్రభుత్వ చెల్లింపులు, విద్యార్థుల నుంచి ఫీజుల వసూళ్ల కోసం ఆరాటపడే యాజమాన్యాలు, నాణ్యమైన విద్యను, కనీస వసతులను అందించడంలో విఫలమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఫీజులు వసూలు చేసే హక్కు ప్రైవేట్ యాజమాన్యాలకు ఉన్నప్పటికీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యతను కూడా వారు విధిగా నెరవేర్చాలి" అని ఆమె స్పష్టం చేశారు.గతంలో విజిలెన్స్ కమిషన్ సమర్పించిన నివేదిక సైతం పలు ప్రైవేట్ కళాశాలల్లో సరైన వసతులు లేవని స్పష్టం చేసిన విషయాన్ని విజయశాంతి గుర్తుచేశారు. ఈ అంశాన్ని తాను ఇదివరకే శాసనమండలిలో సైతం ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. ప్రజాధనంతో చెల్లించే రీయింబర్స్‌మెంట్ నిధులు విద్యార్థుల భవిష్యత్తుకు నిజమైన ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యా సంస్థలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## శ్రీ కనకాల కట్ట మైసమ్మ తొలి బోనం జాతరకు కరపత్రం ఆవిష్కరణ



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 25 (వార్త సంధ్య) :** తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్ రావు అనుమతితో జూన్ 25, 2026 గురువారం సాయంత్రం 6 గంటలకు కర్మన్‌ఘాట్ గాయత్రి నగర్ ఎక్స్ రోడ్‌లోని ఆనంద్ బ్యాంకెట్ హాల్‌లో ఉన్న టీఆర్కేఎస్ రాష్ట్ర కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై 16, 2026 ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న శ్రీ కనకాల కట్ట మైసమ్మ తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల తొలి బోనం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించి జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ కన్వీనర్ అడల గణేష్, ఉత్సవ కమిటీ మహిళా కన్వీనర్ మల్లెల ఉషారాణి పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ తొలి బోనం జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మర్ల సంఘ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.

## మొహర్రం శుభాకాంక్షలు.. ??
## త్యాగానికి, సహనానికి, ధర్మనిష్ఠకు ప్రతీక మొహర్రం.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 26 )** : హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (అ.స) త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ జరుపుకునే మొహర్రం పర్వదినం మానవత్వం,న్యాయం,సత్యం కోసం చేసిన మహోన్నత త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది. తెలంగాణ గంగాజమునీ తహజీబ్‌కు, సాంస్కృతిక సామరస్యానికి ప్రతిబింబంగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లిం సోదరులు ఐక్యంగా జరుపుకోవడం మన సమాజంలోని సోదరభావం, సఖ్యత,ఐక్యతకు నిదర్శనం. ఈ పవిత్ర మొహర్రం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను...

## రెండో రోజు విజయవంతంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్--2026 సర్వే

### 54వ డివిజన్‌లో ఇంటింటికీ అవగాహన కల్పిస్తున్న వీఆర్వో పావని



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 26 (వార్త సంధ్య):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)--2026 కార్యక్రమం కొత్తగూడెం నియోజకవర్గంలోని 54వ డివిజన్, 133 పోలింగ్ స్టేషన్ పరిధిలో రెండో రోజు కూడా విజయవంతంగా కొనసాగుతోందని వీఆర్వో పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతూ అవసరమైన వివరాలను అందిస్తున్నారని చెప్పారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన రోజురోజుకు పెరుగుతోందని, ఇప్పటికే చాలా మందికి ఈ ప్రక్రియపై స్పష్టత వచ్చిందన్నారు. ఇంకా అవగాహన లేని కుటుంబాలను సైతం ఇంటింటికీ వెళ్లి కలుసుకుంటూ, ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, చేర్పులు వంటి అంశాలపై పూర్తి సమాచారం అందిస్తున్నామని ఆమె వివరించారు. ప్రజలు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని వీఆర్వో పావని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల సహకారంతో సర్వే ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని ఆమె పేర్కొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం : రుక్మాంగాధర్ బండారి

### ఎస్ఐఆర్-2026 కార్యక్రమంలో ఓటర్లకు అవగాహన



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 26 (వార్త సంధ్య) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్, 139 పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో శైలజ, బీఎల్ఏ నరేష్ ఓటర్లకు అవసరమైన ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా పూరించి సమర్పించే విధానంపై వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం సమన్వయ కమిటీ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి మాట్లాడుతూ, “మన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకోవాలి” అని పిలుపునిచ్చారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఓటరు వివరాల సవరణ, మార్పులు, చేర్పులు వంటి అంశాల్లో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లకు సూచించారు. “మన ఓటు హక్కు -- మన బాధ్యత” అనే నినాదంతో ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని రుక్మాంగాధర్ బండారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు, ఓటర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనాని విజయవంతం చేయండి: డాక్టర్ పిడమర్తి రవి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 26.** : జూన్ 28 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తెలం గాణ ఉద్యమకారుల సంఘం వ్యవ స్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఈరోజు రామంతపూర్, రాజేంద్రనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళన గోడపత్రికను విడుదల చేసిన అనంతరం పిడమర్తి రవి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు భాగంగా 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు గుర్తింపు కార్డు అదే విధంగా పింఛన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్తో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జ.వంశీకృష్ణ, బివిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, కళాకారులు పిడమర్తి రాంబాబు, భూక్య హరినాయక్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్ సమాజ అభ్యున్నతికి “గోపా” వేదికగా సేవలు - డాక్టర్ బండి సాయన్న గౌడ్.

- కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- సభ్యులచేత ప్రమాణం చేయించిన ముఖ్య అతిథి డాక్టర్ బండి సాయన్న గౌడ్
- కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వమే లక్ష్యమని ప్రకటించిన నూతన కమిటీ
- మేధావుల వేదికగా గోపా





**కామారెడ్డి జిల్లా జూన్ 26 (వార్త సంధ్య):** గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (“గోపా”) ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభకు రంగా వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభ్యున్నతికి అధికారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం, రాజకీయ భాగస్వామ్యం పెంపొందించడంలో “గోపా” కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గౌడ్ యువత, విద్యార్థులు, ఉద్యోగులను సంఘటితం చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కామారెడ్డి ఆర్‌టిఓ ప్రదీప్ గౌడ్, గట్టుపల్లి నరేష్ గౌడ్, ఉప్పునూతల రమేష్ గౌడ్, నిజామాబాద్ గోపాజిల్లా అధ్యక్షులు మెద్దుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వాలను నమోదు చేయడం తమ లక్ష్యమని ప్రకటించారు. సభ్యులందరి సమక్షంలో ఈ క్రింది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: జిల్లా అధ్యక్షులు: రంగా వెంకటేశ్వర్ గౌడ్ ,ప్రధాన సలహాదారు: ఉప్పునూతల రమేష్ గౌడ్,,ప్రధాన కార్యదర్శి: లింగాల రాజబాబు గౌడ్,కోశాధికారి: నడిల్లా యాదగౌడ్,ఉపాధ్యక్షులు: అంకన్నగారి నాగరాజు గౌడ్, అనుగూనూరి కృష్ణ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ: బాబా గౌడ్,జాయింట్ సెక్రటరీలు: డాక్టర్ పల్సా హరీష్ గౌడ్, సుదీమ్ కృష్ణ గౌడ్, తిమ్మక్‌పల్లి శివ గౌడ్,సెక్రటరీలు: చింతకింది స్వామి గౌడ్, పాతింటి నరేందర్ గౌడ్, బట్టుపల్లి రేణుక గౌడ్, అరుణ గౌడ్,సలహాదారులు: బొర్ర రాజు గౌడ్, కొడిపాక నరేందర్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్,కార్యనిర్వాహక సభ్యులు: మర్రిపల్లి స్వామి గౌడ్, దేవోళ్ల ఎల్లా గౌడ్,ఈ సందర్భంగా సభలో పాల్గొన్న అతిథులు, నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, గౌడ్ సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో సీట్ల గందరగోళం

### సీటు నాదంటే నాది అని ప్రయాణికుల మధ్య వాగ్వాదం
### టికెట్‌లో ఒక సీటు - ఛార్ట్‌లో మరో సీటు
### టికెట్ బుకింగ్ సమయంలో కేటాయించిన సీటు నంబర్లు



తుది రిజర్వేషన్ చార్ట్ విడుదలైన తర్వాత మారిపోవడంతో తీవ్ర గందరగోళానికి గురైన ప్రయాణికులు విశాఖ-గుంటూరు-విశాఖ ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన బుధవారం వెలుగుచూసింది. టికెట్ బుకింగ్ సమయంలో కేటాయించిన సీటు నంబర్లు, తుది రిజర్వేషన్ చార్ట్ విడుదలైన తర్వాత మారిపోవడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఈ మార్పుల కారణంగా రైలులో అటూ ఇటూ తిరుగుతూ అవస్థలు పడ్డారు. రైల్వే శాఖ ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, సరైన అవగాహన కల్పించకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ప్రతి సోమ, మంగళ, బుధ, శుక్ర, శనివారాల్లో గుంటూరులో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి విజయవాడ మీదుగా రాత్రి 10.55 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. బుధవారం ప్రయాణానికి ముందుగానే టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. అయితే, టికెట్‌లో కనిపించిన సీటు నంబర్లు చార్ట్ సిద్ధమైన తర్వాత మారిపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో పలుచోట్ల ప్రయాణికుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నాయి.తరువాత పీఎన్ఆర్ వివరాలు తనిఖీ చేయగా సీటు నంబర్లు మారిపోయిన విషయం బయటపడింది. దీంతో ప్రయాణికులు తమ లగేజీతో మరో బోగీ లేదా మరో సీటు వద్దకు వెళ్లాల్సి వచ్చింది. కొందరికి బోగీలే మారిపోవడంతో మరింత ఇబ్బందులు ఎదురయ్యాయి. రైలులో రద్దీ పరిస్థితుల మధ్య వృద్ధులు, మహిళలు సామాన్లు మోసుకుంటూ తిరగడం బాధాకరంగా మారింది.తాజాగా మూడు రోజుల క్రితం టికెట్ బుక్ చేసుకున్న ఓ ప్రయాణికుడికి మొదట సీ1-యూ70 సీటు కేటాయించగా, చార్ట్ విడుదలైన తర్వాత అది సీ1-యూ86గా మారింది. మరో ప్రయాణికుడికి కేటాయించిన సీ1-యూ71 సీటు, తర్వాత సీ1-యూ87గా మారింది. ఇలాంటి మార్పులు పలువురికి చోటుచేసుకోవడంతో రైలులో గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ విధంగా సీటు నంబరు మారిపోవడానికి గల కారణాలపై రైల్వే అధికారులను ప్రశ్నిస్తే, డబుల్ డెక్కర్ బోగీల్లో ఒక్కోసారి మార్పులు జరుగుతుంటాయని, ఛార్ట్ వేసిన తర్వాత వచ్చిన సీటు నంబరును ప్రయాణికులు చూసుకోవాలని సూచిస్తున్నారు.డబుల్ డెక్కర్ బోగీల్లో అప్పుడప్పుడు సీట్ల మార్పులు జరుగుతుంటాయని రైల్వే అధికారులు చెబుతున్నప్పటికీ, ఈ విషయాన్ని ప్రయాణికులకు ముందుగానే స్పష్టంగా తెలియజేయడంలో విఫలమయ్యారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీటు మార్పులపై ఎస్ఎంఎస్‌లు, అలర్ట్‌లు పంపకపోవడం, స్టేషన్లలో ప్రత్యేక ప్రకటనలు చేయకపోవడం వల్లే సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని ప్రయాణికులు అంటున్నారు. సాంకేతిక కారణాల పేరుతో బాధ్యత నుంచి తప్పించుకోవడం కాకుండా, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రవీంద్రభారతిలో భక్తిభావం..
## వైభవంగా ‘నవ దుర్గలు - కాళీ మాత’ కోలాట నృత్యోత్సవ కార్యక్రమం

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 26 :** తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 87వ రోజు నిర్వహించిన కాళీ మాత మరియు కోలాట కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. జూన్ 26, 2026న రవీంద్రభారతిలోని “పాల్కురికి సోమన్న మూల” వేదికపై శ్రీమతి పోల రాణి నగర్ కర్నూల్ జిల్లా బృందం నవ దుర్గ కాళీ మాత మరియు గడ్డం స్పందన జనగాం జిల్లా కోలాట బృందం

### సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.




కాళీ మాత అవతార వైభవం: దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం అమ్మవారు ఎత్తిన నవదుర్గల రూపాలను, ముఖ్యంగా కాళీ మాత రౌద్ర, కరుణా రసాలను కళాకారులు తమ నృత్య అభినయాల ద్వారా కళ్లకు కట్టారు.

**బోనాల కోలాట :**

సాంప్రదాయ బోనాల కోలటం నృత్యాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లయబద్ధమైన చప్పుళ్ళు, కళాకారుల అడుగుల విన్యాసాలు తల పై బోనం పెట్టు కొని కోలాటం వేసారు పాల్కురికి సోమన్న ములలో ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నర్సింహా రెడ్డి, ఐఏఎస్ నందిని సిద్దారెడ్డి నాళేశ్వరం శంకర్, కొండపల్లి నిహారిని, కందుకూరి శ్రీరాములు, బెల్లం కొండ సంపత్ ఎ కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. భాషా సాంస్కృతిక శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లిడాక్టర్ పి.విజయ్ కుమార్ సాంస్కృతిక సలహా మండలి సభ్యులు శ్రీ ముచర్ల దినకర్ పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలను ఆలపించి సభకు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కల్పించారు. వారి ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణను పొందాయి.

## పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**చంద్రుగొండ ప్రతినిధి జూన్: 26(వార్త సంధ్య) :** అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం నియోజకవర్గంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాపిడిగూడెం గ్రామంలో గుజ్జుల శిరీష--శివరామ్ కృష్ణ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త సంఘం దుర్గారావును ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తదుపరి దమ్మపేట మండలం ఎర్రగుంపు గ్రామంలో సబ్‌స్టేషన్‌కు సీసీ రోడ్డు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే అంకంపాలెం గ్రామపంచాయతీలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఉన్నత విద్యను కాపాడాలి.. అధ్యాపకుల హక్కులను పరిరక్షించాలి

### ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్




**జూన్: 26(వార్త సంధ్య) :** హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో డెమోక్రాటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, మేధావు లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఉన్నత విద్యను పరిరక్షించడంతో పాటు అధ్యాపకుల హక్కులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, వృత్తి విద్యా సంస్థలు ూ×జుజు, ఖ+జ, ూజఎజు మరియు తెలంగాణ విద్యా చట్టం-1982 నిబంధనలను పాటించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో అధ్యాపకుల ఉద్యోగ భద్రత దెబ్బతింటోందని, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. అధ్యాపకులను చట్టవిరుద్ధంగా తొలగించడం, వేతనాల చెల్లింపులో పారదర్శకత లేకపోవడం, సేవా హక్కులను నిరాకరించడం వంటి సమస్యలు విస్తృతంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను వెంటనే సరిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ూ×జుజు, ఖ+జ, ూజఎజు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)ను తప్పనిసరిగా అమలు చేయాలని, నియామకాలు మరియు వేతనాల్లో పారదర్శకత తీసుకురావాలని కోరారు.అలాగే అక్రమాలపై స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి సెమిస్టర్ మధ్యలో విజిలెన్స్ తనిఖీలు నిర్వహించాలని, విద్యా నాణ్యతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులను రక్షించడం అంటే విద్యా ప్రమాణాలను రక్షించినట్లేనని, విద్యా ప్రమాణాలను కాపాడడం అంటే సమాజ భవిష్యత్తును రక్షించినట్లేనని ణూూూ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తొలిరోజు సమస్యల నడుమ సర్ సర్వే ప్రారంభం

**పలుచోట్ల పనిచేయని మొబైల్ యాప్‌లు**

**రాష్ట్రవ్యాప్తంగా పని చేయని అంగన్‌వాడీ టీచర్ల మొబైల్ యాప్**

**హైదరాబాద్‌లో పలు నియోజకవర్గాల్లో కానరాని బీఎల్‌వోలు**

**పలు ప్రాంతాల్లో అందించని ఎన్యూమరేషన్ పత్రాలు**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రారంభమైంది. ఎన్నికల అధికారులు ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టకపోవడంతో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ సక్రమంగా జరగలేదు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ బూత్‌లున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, రెవెన్యూతో పాటు ఇతర శాఖల్లోని సిబ్బంది బీఎల్‌వోలుగా ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇటీవల కొత్త ఫోన్లను అందించింది. పాత ఫోన్‌లోని సిమ్‌లను ఈ ఫోన్‌లో వేసుకున్నారు. ఇందులో అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన వివరాల నమోదుకు మాత్రమే అవకాశం ఉంది. సర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నా ఈ ఫోన్లలో లింక్ ఓపెన్ కావడం లేదు. ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలిచ్చిన తర్వాత అందులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ ఎస్ఐఆర్ యాప్ ద్వారానే అప్‌లోడ్ చేయాలి. ఆ ఫోన్లు పని చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు బీఎల్‌వోలుగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ దాదాపుగా ఆగిపోయింది. 28న దేశవ్యాప్తంగా పోలియో టీకా కార్యక్రమం ఉంది. దీని బాధ్యతలను అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు అప్పగించారు. నాలుగైదు రోజుల పాటు పూర్తి స్థాయిలో ఈ బాధ్యతలపై దృష్టి పెట్టాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉండడంతో చాలా చోట్ల మొదటి రోజు ఆశా కార్యకర్తలు పత్రాలను పంపిణీ చేయలేదు. మొహర్రం ఉండడంతో పాతబస్తీలో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను అందించలేదు. రెండు, మూడు రోజుల పాటు పత్రాలు ఇవ్వొద్దని కొన్ని ప్రాంతాల్లో స్థానిక నేతలు బీఎల్‌వోలపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతాల్లో పత్రాల పంపిణీని నిలిపివేశారు. మరోవైపు హైదరాబాద్‌లోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాల ముద్రణ పూర్తి కాకపోవడంతో ఓటర్లకు పంపిణీ చేయలేదు. ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తెలుగులో పత్రాలను ముద్రించాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లో ఇంగ్లిషులో ముద్రించాలని రాజకీయ పార్టీల నుంచి విజ్ఞప్తులొచ్చాయి. ఎన్నికల సంఘం ఆలస్యంగా స్పందించింది. ఇంగ్లిష్‌లో పత్రాల ముద్రణకు అనుమతిలిచ్చింది. దీంతో గ్రేటర్ పరిధిలోని పలుచోట్ల ఇబ్బందులు తలెత్తాయి. బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, ముషీరాబాద్, యాకుత్‌పుర, జూబ్లీహిల్స్ వంటి నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ పత్రాలు సమయానికి రాలేదు. గ్రేటర్ పరిధిలోని చాలా పోలింగ్ బూత్‌ల పరిధిలో మొదటి రోజు పత్రాల పంపిణీ జరగలేదు. పలుచోట్ల బీఎల్‌వోల జాడనే కనిపించలేదు. అయోమయానికి గురైన బీఎల్‌వోలు : ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, ఓటర్లకు వాటిని వివరించడంలో పలు ప్రాంతాల్లో బీఎల్‌వోలు అయోమయానికి గురయ్యారు. వారికి క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చినప్పటికీ సాంకేతికంగా ఆన్‌లైన్‌లో కానీ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన లింక్ కానీ తెరిచి ఓటర్ల జాబితా వివరాలు తెలుసుకోవడంలో తికమకపడ్డారు. ఓటర్లు పత్రాన్ని ఎలా నింపాలని అడిగితే కొన్నిచోట ఏం చెప్పాల్లో అర్థం కాక తలలు పట్టుకున్నారు. పలుచోట్ల మ్యాపింగ్ జరిగిన ఓటర్లకే ప్రాధాన్యమిచ్చారు. ఎన్యూమరేషన్ పత్రాలను వారికే పంపిణీ చేశారు. ఇది పూర్తైన తర్వాత అన్‌మ్యాపింగ్ పత్రాలను అందిస్తామని పేర్కొనడంతో అక్కడి ఓటర్లు మౌనంగా ఉండిపోయారు. మొదటిరోజు పలు పోలింగ్ కేంద్రాల్లో 20-50 వరకు ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు అందించారు. సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాల్లోనూ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ జరుగుతోంది. చనిపోయిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్నవారిని గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అలాగే ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకి ఫారాలు అందజేయాలని అధికారులు సూచించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని బీఎల్‌వోలను ఆదేశించారు. సర్ ప్రక్రియ కోసం 119 ఈఆర్‌వోలు, 882 ఏఈఆర్‌వోలు, 3,596 సూపర్‌వైజర్లు, 35,985 బూత్ లెవెల్ ఆఫీసర్లను ఎన్నికల కమిషన్ నియమించగా వివిధ రాజకీయ పార్టీలు 49018 మంది బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాయి. ఒకవేళ బీఎల్‌వో ఇంటికి రాకపోతే 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఈసీ సూచించింది.

# తెలంగాణ టూరిజానికి గోల్డెన్ ఛాన్స్

**ప్రతి కేంద్రానికి రూ.500 కోట్ల నిధులు**

**'గ్లోబల్ స్టాండర్డ్ టూరిస్ట్ డెస్టినేషన్' ప్రతిపాదనల్లో వికారాబాద్, నాగార్జునసాగర్, యాదగిరిగుట్ట**

**ఒక్కో కేంద్రానికి రూ.500 కోట్లు మంజూరయ్యే అవకాశం**

**హైదరాబాద్‌కు దగ్గరలోనే మూడు ప్రాంతాలు**









కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్లోబల్ స్టాండర్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్కీంతో తెలంగాణ టూరిజం రంగానికి భారీగా ఊతమిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పథకానికి యాదగిరిగుట్ట, వికారాబాద్, నాగార్జునసాగర్‌లోని ప్రాంతాలను ప్రతిపాదించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జులై నెలలో జరిగే జాతీయ సదస్సులో టూరిజంలో భాగంగా ప్రతిపాదనల్ని సమర్పించనుంది. దేశవ్యాప్తంగా 50 పర్యాటక కేంద్రాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఎంపికైన ప్రతి కేంద్రానికి గరిష్ఠంగా రూ.500 కోట్ల నిధులు రానున్నాయి. రాష్ట్ర పర్యాటక శాఖ ఎంపిక చేసిన మూడు ప్రాంతాలు కూడా రాజధాని హైదరాబాద్‌కు దగ్గరలోనే ఉన్నాయి. ఈ మూడూ కేంద్రం నిర్దేశించిన రోడ్డు సౌకర్యం, టూరిజం కెపాసిటీ, భవిష్యత్ పెట్టుబడులకు అవకాశాలుగా ఉన్నవే. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కూడా ఉన్నందున విదేశీ పర్యాటకులు రావడానికి సులువుగా ఉంటుంది. ఎంపికయ్యే ప్రతి పర్యాటక ప్రదేశానికి కేంద్రం ఇచ్చే రూ.500 కోట్లలో రూ.300 కోట్లు మంచినీరు, విద్యుత్, రహదారులు, మురుగునీటి వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించవచ్చు. మిగతా నిధులను ప్రత్యేక పర్యాటక నిర్వహణ సంస్థ ఏర్పాటుకు, సందర్శకులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగించే అవకాశం ఉందని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి తెలిపారు.

### అనంతగిరి హిల్స్ సుందర దృశ్యం

హైదరాబాద్‌కు సుమారు 75 కిలో మీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలకు నిలయం. అనంతగిరి కొండలు, ట్రెక్కింగ్ మార్గాలు, రైలు మార్గం, అటవీ ప్రాంతాలు ప్రత్యేక ఆకర్షణలు. నగర జీవనానికి దూరంగా ప్రకృతి ఒడిలో విశ్రాంతి కోరుకునే పర్యాటకులకు ఇది చాలా మంచి అనువైన కేంద్రం.

### నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం

దేశంలోని అతిపెద్ద జలాశయాల్లో ఒకటి నాగార్జునసాగర్. దీనికి చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ఆకర్షణలు ఉండటం మరో ప్రత్యేకం. బుద్ధవనం, నాగార్జునకొండ బౌద్ధ వారసత్వం, భారీ డ్యామ్, బోటింగ్ పర్యాటకం ఇలా అభివృద్ధికి విస్తృతమైన అపార అవకాశాలున్నాయి. హైదరాబాద్ నుంచి సుమారు 155 కిలో మీటర్ల దూరంలో ఉంది.

### యాదగిరీశుని దివ్యసన్నిధి

ఏటా భారీగా భక్తులు సందర్శించే శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భువనగిరి జిల్లాలో ఉంది. హైదరాబాద్‌కు సుమారు 60 కిలో మీటర్ల దూరంలో ఉంది. రోడ్డు, రైలు మార్గాల ద్వారా సులభంగా చేరుకోవచ్చు. భక్తుల సంఖ్య ఇటీవల ఒక్క రోజులోనే లక్ష దాటిన సందర్భం కూడా ఉంది. సాధారణంగా 2 నుంచి 4 గంటల్లో దర్శనం పూర్తి అవుతోంది.

# ఇంజినీరింగ్ ఫీజుల వివాదంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట**

**ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే**

**వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**




ఇంజినీరింగ్ కళాశాలల ఫీజులకు సంబంధించిన మార్గదర్శకాలతో ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 9లోని 4 నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 30వ తేదీన ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వ న్యాయవాది గడువు కోరిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత అకాడమిక్ ఇయర్‌లో ఫీజు వసూలుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కళాశాలలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఈ పిటిషన్‌లలో అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, కౌంటర్లు దాఖలు చేసేందుకు మరికొంత గడువు కావాలని కోర్టును కోరారు. ఈ దశలో పిటిషనర్ల తరఫు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ పిటిషన్‌లపై విచారణ ముగిసేదాకా గత ఉత్తర్వులకు విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వ జీవోలో ఉన్న అంశాలను నిలిపివేయాలని కోరారు. ఇందులో ప్రధానంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో విద్యాసంస్థల అర్హత, విద్యార్థుల ఖాతాలో జమ చేసిన తరువాత వారు కళాశాలకు చెల్లించడం, ఈ విధానానికి కాలేజీలు అంగీకరించాలన్న నిబంధనలు ప్రస్తుత అడ్మిషన్‌లకు ఇబ్బందికరంగా మారుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఈ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకొన్న న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. మరోవైపు ఫీజులు చెల్లించనవసరంలేదన్న ప్రభుత్వ హామీతో కళాశాలల్లో చేరామని, ఫీజులు చెల్లిస్తేనే తరగతులకు అనుమతిస్తామంటూ కాలేజీలో ఒత్తిడి చేస్తుండటంతో ఇబ్బందులెదు ర్కొంటున్నామని కొంతమంది విద్యార్థులు ఇంప్లీడయ్యారు. వీటన్నింటిపై విచారణను ఈనెల 30కి వాయిదా వేశారు. ప్రైవేట్ కళాశాలలు వేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. బకాయిలు రాకపోతే కళాశాలలు ఎలా నడుపుతారని ధర్మాసనం ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారు బకాయిలు ఎందుకు విడుదల చేయలేదు పెండింగ్ బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారని ప్రశ్నల వర్షం కురిపించింది. ఆగస్టు 15లోపు ఫీజు బాకాయిలన్నీ క్లియర్ అవుతాయని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు విన్నవించారు. అయితే ఆగస్టు 15నే పిటిషన్లు విత్‌డ్రా చేసుకుంటామని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సమాధానమిచ్చాయి. ఇదే విషయంలో విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం, యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని, వారి తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ బకాయిల ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలు ఈ ఏడాది చేరిన విద్యార్థులకే వర్తించేలా చూడాలని కూడా విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం, జీవో 9లోని కొన్ని నిబంధనలపై వచ్చే మంగళవారం వరకు స్టే విధించింది. తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.

# తాడిపత్రిలో రాజకీయ ఉద్రిక్తత

**కేతిరెడ్డి పెద్దారెడ్డి హౌస్ అరెస్ట్**

**వైఎస్సార్సీపీ కార్యకర్తలపై దాడులు చేశారంటూ గాంధీ కూడలిలో కేతిరెడ్డి దీక్షకు పిలుపు**

**కేతిరెడ్డిని గృహనిర్బంధం చేసిన పోలీసులు**




అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిరసన దీక్ష చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. గాంధీ కూడలిలో దీక్షకు వైఎస్సార్సీపీ పిలుపునివ్వగా తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తాడిపత్రిలో తెలుగుదేశం పార్టీ దాడులకు నిరసనగా గాంధీ కూడలిలో దీక్ష చేపడతామని కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. అయితే, వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసిన వారు ఇప్పుడు దీక్ష చేయడం సమంజసం కాదని టీడీపీ నాయకులు విమర్శించారు. దీక్ష చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిన పోలీసులు తాడిపత్రిలో భారీగా మోహరించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ఆయన బయటకు రాకుండా ఇంటి చుట్టూ పోలీసులు మోహరించారు. పట్టణంలోని కీలక ప్రాంతాల్లోనూ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ

**భక్తులతో కిటకిటలాడుతున్న స్వర్ణాల చెరువు**

**ఐదు రోజులపాటు కొనసాగనున్న బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ**

**అమరుల సమాధుల దర్శనానికి భారీగా తరలివస్తోన్న భక్తులు**

**బారా షహీద్‌ల సమాధులకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు**



మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన నెల్లూరులోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ప్రారంభమైంది. ఇది 5 రోజులపాటు కొనసాగనుంది. అమరుల సమాధుల దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తోన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి బారా షహీద్ దర్గాకు తరలివచ్చిన భక్తులు సమాధులకు పూజలు నిర్వహిస్తున్నారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో వేచిఉన్నారు. స్వర్ణాల చెరువు వద్ద వరాల రొట్టెలు పంచుకుంటున్న భక్తులతో పది ఘాట్లు కిటకిటలాడుతున్నాయి. భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసింది. బారా షహీద్ దర్గాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఎంతో నమ్మకంతో దేశ, విదేశాల నుంచి భక్తులు వస్తున్నారని, స్వర్ణాల చెరువులో నీటి శుభ్రతపై ప్రత్యేక దృష్టిపెట్టామని చెప్పారు. రొట్టెల పండుగ విధుల్లో 6,315 మంది మున్సిపల్ సిబ్బంది, 1,870 మంది పోలీసులు, గజ ఈతగాళ్లు పని చేస్తున్నారన్నారు. స్వర్ణాల చెరువులో షికారు కోసం 8 బోట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, అందరూ బాగుండాలని రొట్టె స్వీకరించనని నారాయణ అన్నారు. ఏర్పాట్లు: బారా షాహీద్ దర్గా రొట్టెల పండగకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు లక్షల్లో తరలి వచ్చారు. స్వర్ణాల చెరువులో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. (ఈనెల 26) నేటి నుంచి ఈ నెల 30 వరకు వివిధ రకాల కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా మంత్రి నారాయణ ఆదేశాల మేరకు కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, నగరపాలకసంస్థ కమిషనర్ నందన్ నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డా.సుజాత ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు, అంబులెన్స్‌లు సిద్ధం చేశారు. 15 బోట్లతో షిఫ్ట్‌కు 15 మంది చొప్పున గజ ఈత గాళ్లతో ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ జేడీ చాంద్ బాషా ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. నిరంతర విద్యుత్తు సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఈ రాఘవేంద్రం తెలిపారు.

# బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్

**దరఖాస్తు విధానం, చివరి తేదీ ఎప్పుడంటే**

**బీడీ కార్మికుల పిల్లల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం**

**పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న అధికారులు**

**దరఖాస్తు విధానం, చివరి తేదీ, కావాల్సిన పత్రాలు తదితర వివరాలు మీకోసం**



బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు చదువుల్లో ప్రోత్సహించేందుకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఉపకారవేతనాలను అందిస్తోంది. అయితే ఈ ఉపకారవేతనాలకు దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్ చేయడంతో చాలా మందికి వీటిపై సరైన అవగాహన లేదు. దీంతో చాలా మంది పిల్లలు స్కాలర్‌షిప్‌నకు దూరమవుతున్నారు. అందువల్ల అర్హత కలిగిన బీడీ కార్మికులు పిల్లలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని అధికారులు తెలిపారు. ఈ స్కాలర్‌షిప్‌నుకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి. ఎవరు అర్హులు, కావాల్సిన పత్రాలు, చివరి తేదీ తదితర వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### అర్హతలు ఇవే :

ఒకటో తరగతి నుంచి పదో తరగతి, పోస్టు మెట్రిక్ (ఇంటర్-డిగ్రీ-ప్రొఫెషనల్ కోర్సులు) చేసినవారు అర్హులు.

టెన్త్, ఇంటర్‌లో మొదటిసారికే ఉత్తీర్ణులైతేనే అవకాశం.

దూరవిద్య(డిస్టెన్స్) విధానంలో చదివిన వారికి అర్హత లేదు.

ప్రభుత్వ గుర్తింపు కలిగిన ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే కార్మికుల పిల్లలు కూడా దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఆయా పాఠశాలలు ప్రభుత్వం నుంచి పొందిన పాఠశాల గుర్తింపు పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది.

అర్హత, ఆసక్తి ఉన్నవారు పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

తల్లిదండ్రులు లేదా సంరక్షకుడు సంబంధిత రంగంలో కనీసం 6 నెలల పని అనుభవం కలిగి ఉండాలి.

కుటుంబ ఆదాయ పరిమితి నెలకు రూ.10 వేలు.

### తరగతుల వారీగా ఇలా :

1 నుంచి నాలుగో తరగతి - రూ.1000

ఐదు నుంచి ఎనిమిదో తరగతులు - రూ.1500

9-10 తరగతులు - రూ. 2000

ఇంటర్మీడియట్ -రూ.3000

డిగ్రీ, ఐటీఐ, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు - రూ.6000

బీటెక్, బీఏఎంఎస్, తదితరాలు- రూ.25,000 చెల్లిస్తారు

రిజిస్ట్రేషన్ ఇలా : నేషనల్ స్కాలర్‌షిప్ వెబ్‌పోర్టల్‌ను సందర్శించి(ఎన్ఎస్‌పీ) స్టూడెంట్స్ అంశంపై క్లిక్ చేయాలి. వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) ఆప్షన్‌పై క్లిక్ చేయండి. మీ మొబైల్ నంబరు, ఓటీపీ, క్యాప్చా తదితర వివరాలను ఎంటర్ చేయాలి. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి. ఎస్ఎంఎస్ ద్వారా ఓటీఆర్ నంబరు సెల్‌ఫోన్‌కు వస్తుంది. సహాయానికి సంప్రదించాల్సిన ఫోన్: 0120-6619540

### ముఖ్యమైన తేదీలు :

ప్రీమెట్రిక్ వారికి: 31 ఆగస్టు 2026 చివరి తేదీ

పోస్టు మెట్రిక్: 31 అక్టోబరు 2026

వెబ్‌సైట్ : ఆసక్తి గల విద్యార్థులు ఒఎ్ట్రశీశ్రీఖతీంప్రఅజూం.ఫ్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చు.

"కార్మిక కుటుంబాల పిల్లలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి. అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలి. సందేహాల నివృత్తికి కార్మికశాఖ ఆసుపత్రిలో స్వయంగా సంప్రదించవచ్చు. లేదా హెల్ప్‌లైన్ 0120- 6619540, లేదా హెల్ప్‌డెస్క్ ఏఅంజూ.ఫ్రశీజ.ఱఅ నుంచి దరఖాస్తు విషయమై సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు'. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహించేందుకు ఈ పథకం అమలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే ఇటీవల కాలంలో ఆన్‌లైన్ విధానం వల్ల చాలా మందికి అవగాహన లేకపోవడంతో ఈ పథకానికి దూరమవుతున్నారు. దీనిపై బీడీ కార్మికుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సినటువంటి అవసరం ఉంది. అప్పుడు మాత్రమే నూరు శాతం మంది విద్యార్థులు దీనిని ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుంది.

## రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2**. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3**. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4**. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5**. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

## కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి

జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.



ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం

జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

వైఫల్యం: ఒక అవకాశం

వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

విజయం: కృషి ఫలం

విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.

ఎత్తు పల్లాలను స్వీకరించడం

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

జీవితాన్ని ఇలా గెలిచేయండి..

జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

## ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా




నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

## సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే

శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

### వేసవిలో పెరుగుతున్న గుండె సమస్యలు.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.




### మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోండి..

వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు.

### మద్యం ధూమపానం నుండి దూరంగా ఉండండి

దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

## అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

### పోషక విలువలు

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

### జీర్ణక్రియకు సహాయం

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### మూత్రపిండాల ఆరోగ్యం

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

### బరువు నిర్వహణ

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

### రక్తపోటు నియంత్రణ

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

### ఉపయోగించే విధానాలు

అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

## వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట





సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.



**1 / 5**

కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.

**2 / 5**

కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

**3 / 5**

కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు.

**4 / 5**

అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

# పాస్‌పోర్టు ఉంటే భారత పౌరసత్వం ఉన్నట్లు కాదు

## మరి ఏ పత్రాలు అవసరం పూర్తి వివరాలు తెలుసుకోండి

భారతదేశంలో పాస్‌పోర్ట్ అనేది కేవలం ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి నిశ్చయాత్మకమైన రుజువు కాదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణ ఒక పెద్ద చట్టపరమైన చర్చకు తెరలేపింది. అత్యంత బలమైన ప్రభుత్వ గుర్తింపు పత్రంగా భావించే పాస్‌పోర్ట్‌కే ఆ సామర్థ్యం లేకపోతే.. ఒక వ్యక్తి భారత పౌరుడని నిరూపించడానికి ఏ పత్రాలు అవసరమవుతాయనే ప్రశ్న అందరిలోనూ తలెత్తింది. ఈ గందరగోళానికి గల ప్రధాన కారణం ఏమిటంటే.. ప్రపంచంలోని కొన్ని దేశాల మాదిరిగా భారతదేశంలో ప్రతి పౌరుడికి జారీ చేసే ఒకే ఒక 'సార్వత్రిక పౌరసత్వ ధృవీకరణ పత్రం' అంటూ ఏదీ లేదు. భారతదేశంలో పౌరసత్వం అనేది 1955 పౌరసత్వ చట్టం ప్రకారం నియంత్రించబడుతుంది. ఒక వ్యక్తి పుట్టుక, వంశపారంపర్యం, నమోదు , సహజీకరణ లేదా ఏదైనా కొత్త భూభాగం భారతదేశంలో విలీనం కావడం వంటి వివిధ మార్గాల ద్వారా పౌరసత్వాన్ని పొందుతారు. అందువల్ల, ఒక వ్యక్తి ఏ కాలంలో, ఏ పద్ధతి ద్వారా పౌరసత్వం పొందారనే దానిపై ఆధారపడి.. పౌరసత్వాన్ని నిరూపించడానికి వివిధ పత్రాల కలయికను ఉపయోగించాల్సి ఉంటుంది. చట్టపరమైన, ప్రభుత్వ రికార్డుల ప్రకారం, భారతదేశంలో పౌరసత్వాన్ని స్థాపించడానికి సాధారణంగా కొన్ని కీలకమైన పత్రాలపై ఆధారపడతారు. అందులో మొదటిది.. అత్యంత ముఖ్యమైనది అధికారిక సంస్థ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం ఒకవేళ విదేశీయులు నమోదు లేదా సహజీకరణ ద్వారా పౌరసత్వం పొందితే, ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా ఇచ్చే పౌరసత్వ ధృవీకరణ పత్రం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. వీటితో పాటు, కేవలం భారత పౌరులకు మాత్రమే జారీ చేసే చట్టబద్ధమైన హక్కు ఉన్న ఎలక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ (ఓటర్ ఐడి) కూడా పౌరసత్వ హోదాను బలంగా ప్రతిబింబిస్తుంది. అలాగే పాఠశాల ధృవపత్రాలు నివాస ధృవీకరణ పత్రాలు పౌరసత్వ చట్టాల నిబంధనల ప్రకారం అవసరమైన చోట తల్లిదండ్రుల పౌరసత్వ స్థితిని లేదా వారి జనన వివరాలను చూపించే పత్రాలను సహాయక సాక్ష్యాలుగా పరిగణిస్తారు. భారతదేశంలో పుట్టుకతో వచ్చే పౌరసత్వానికి 'జనన వివరాలు' అత్యంత కీలకం. ఎందుకంటే కాలక్రమేణా పౌరసత్వ చట్టాలలో మార్పులు వచ్చాయి. ఉదాహరణకు, జనవరి 26, 1950 నుండి జూలై 1, 1987 మధ్య భారతదేశంలో జన్మించిన వారు వారి తల్లిదండ్రుల హోదాతో సంబంధం లేకుండా సాధారణంగా పుట్టుకతోనే పౌరులవుతారు. కానీ జూలై 1, 1987 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రులలో ఒకరి పౌరసత్వం తప్పనిసరి. ఆ తర్వాతి కాలంలో వచ్చిన సవరణల ప్రకారం ఇద్దరి హోదా లేదా ఒకరు చట్టవిరుద్ధమైన వలసదారు కాకపోవడం వంటి అంశాలు వచ్చి చేరాయి. అందుకే, అధికారులు పౌరసత్వ ధృవీకరణ కోసం కేవలం వ్యక్తిగత జనన ధృవీకరణ పత్రమే కాకుండా, కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల రికార్డులను కూడా సమర్పించాలని కోరుతుంటారు. ఇక నిత్య జీవితంలో మనం విస్తృతంగా ఉపయోగించే ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ ల విషయానికి వస్తే, ఇవి ఏమాత్రం పౌరసత్వానికి రుజువు కావు. ఆధార్ అనేది కేవలం భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి యొక్క ప్రత్యేక గుర్తింపు, నివాసానికి మాత్రమే ఆధారం. ఆధార్ చట్టం ప్రకారం, భారతదేశంలో నిర్ణీత కాలం పాటు నివసించే విదేశీయులు లేదా పౌరేతరులు కూడా ఆధార్ పొందేందుకు అర్హులు. అలాగే పాన్ కార్డ్ అనేది కేవలం ఆదాయపు పన్ను చెల్లింపుల కోసం జారీ చేసే ఒక ఆర్థిక గుర్తింపు పత్రం మాత్రమే. క్లుప్తంగా చెప్పాలంటే విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణ ఆచరణాత్మకమైన ఇబ్బందుల కంటే చట్టపరమైన వ్యత్యాసాన్ని స్పష్టం చేయడానికి ఉద్దేశించినది. పాస్‌పోర్ట్ అనేది అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఒక వ్యక్తి యొక్క జాతీయతను ధృవీకరిస్తుంది, కానీ పౌరసత్వానికి సంబంధించిన సంక్లిష్టమైన చట్టపరమైన ప్రశ్నలు వచ్చినప్పుడు మాత్రం పౌరసత్వ చట్టం-1955 నిబంధనలే అంతిమంగా మారుతాయి. భారతదేశంలో ప్రతి పరిస్థితిలోనూ పౌరసత్వాన్ని నిశ్చయంగా నిరూపించే సార్వత్రికమైన ఒకే ఒక్క పత్రం లేదనే వాస్తవాన్ని ఈ మొత్తం పరిణామం నొక్కి చెబుతోంది.




# క్రెడిట్ కార్డు వినియోగదారులకు శుభవార్త చెప్పిన ఆర్బీఐ




క్రెడిట్ కార్డు వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. క్రెడిట్ కార్డు ద్వారా జరిగే మోసపూరిత ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలపై 5 రోజుల్లోపు వివాదాస్పద మొత్తాన్ని బ్యాంకు షాడో రివర్సల్ లేదా ప్రొవిజనల్ క్రెడిట్ రూపంలో అందించాలని బ్యాంకులను ఆర్బీఐ ఆదేశించింది. ఫిర్యాదులు అందిన సందర్భంలో బ్యాంకులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీలలో కస్టమర్ బాధ్యతను పరిమితం చేయడంపై తాజాగా ఆర్బీఐ సవరించిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది. సవరించిన నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలు జరపడంలో కస్టమర్లు సురక్షితంగా భావించేలా బ్యాంకులు తమ వ్యవస్థలు, విధానాలను రూపొందించుకోవాలని ఐర్బీఐ స్పష్టం చేసింది. కస్టమర్లు జరిపే లావాదేవీల భద్రత కోసం తగిన వ్యవస్థలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రూ.500 కంటె ఎక్కువ విలువగల అన్ని లావాదేవీలకు బ్యాంకులు తమ వినియోగదారులకు తప్పనిసరిగా మెసేజ్ పంపాలని పేర్కొంది. రూ.500 విలువ గల లావాదేవీపై బ్యాంకులు ఇష్టప్రకారం ఎస్ఎంఎస్ పంపుకోవచ్చని వివరించింది. బ్యాంకు కమ్యూనికేషన్ వ్యవస్థలు, సందేశం పంపిన తేదీ, సమయాన్ని, అలాగే వినియోగదారుడి నుండి ఏదైనా ప్రతిస్పందన అందినట్లయితే దానిని కూడా నమోదు చేయాలని నిబంధనల్లో ఆర్బీఐ పొందుపరిచింది. వినియోగదారుడి నుంచి ఏదైనా మోసపూరిత ఫిర్యాదు అందినప్పుడు ఆ వినియోగదారుడి ఖాతాకు సంబంధించి భవిష్యత్తులో జరగబోయే లావాదేవీలకు బ్యాంకులు తక్షణ చర్యలు తీసుకోవాలని వివరించింది. బ్యాంకు నిర్లక్ష్యం కారణంగా మోసపూరిత లావావేవీలు జరిగితే వినియోగదారుడు ఫిర్యాదు చేసినా చేయకపోయినా అతని సొమ్ము తిరిగి ఇవ్వాలని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు, వినియోగదారుడి ప్రమేయం లేకుండా మోసపూరిత లావాదేవీ జరిగితే.. ఫిర్యాదు అందిన 5 రోజుల్లోగా బ్యాంకుకు ఫిర్యాదు చేస్తే.. ఆ లావాదేవీని రద్దు చేసుకునే హక్కు వినియోగదారుడి ఇవ్వాలని ఆర్బీఐ నిబంధనల్లో పేర్కొంది. మార్చిలో కేంద్ర బ్యాంకు, ముసాయిదా ఆదేశాల ద్వారా అనధికారిక ఈబీటీలలో వినియోగదారుల బాధ్యతను పరిమితం చేసే ప్రస్తుత సూచనల పరిధిని విస్తరించాలని ప్రతిపాదించింది. ముసాయిదా మార్గదర్శకాలపై వచ్చిన అభిప్రాయాలను పరిశీలించినట్లు ఆర్బీఐ తెలిపింది.

# భీమ్ పేమెంట్స్ యాప్ వాడుతున్న వారికి గుడ్ న్యూస్..!




నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీస్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన భీమ్ యాప్‌లో మరిన్ని ఆర్థిక సర్వీసులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. పలు ఆర్థిక సంస్థలతో కలిసి రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. భీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025 జూన్ నుంచి 2026 మే మధ్య భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీల సంఖ్య మూడు రెట్లకు పెరిగింది. 2025 జూన్ లో భీమ్ పేమెంట్స్ 79.64 మిలియన్ల నుంచి 206 మే నాటికి 244 మిలియన్లకు పెరిగింది. మే 2026లో భీమ్ ఈ ప్లాట్‌ఫారమ్ రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలను జరిగాయి. తెలంగాణలో కూడా భీమ్ యాప్ వాడకం పెరిగింది. రాష్ట్రంలో 2025 నుంచి 2026 మధ్య లావాదేవీలు మూడు రెట్లు పెరిగాయి. 2026 మేలో రాష్ట్రంలోని ఈ ప్లాట్‌ఫారమ్‌పై జరిగిన వ్యాపార లావాదేవీలలో కిరాణా సరుకుల వాటా 23.9 శాతంగా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఫుడ్ అవుట్‌లెట్లు 18.1 శాతం ఉండగా క్విక్ కామర్స్ 11.6 శాతంగా ఉంది. డైరీ, బేకరీలు 3.2 శాతం ఉండగా, ఇంధన కేంద్రాలు 2.8 శాతం, ఈ-కామర్స్ 2.2 శాతం, ప్రభుత్వ సేవలు 2 శాతంగా ఉన్నాయి. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా భీమ్ పేమెంట్స్ యాప్ బలమైన వృద్ధిని సాధిస్తుందని ఆ సంస్థ ఎండీ లలిత నటరాజ్ తెలిపారు. కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్‌లెట్లు, క్విక్ కామర్స్ వంటి విభాగాలలో జరుగుతున్న లావాదేవీల ద్వారా ఈ వృద్ధి సాధిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే భీమ్ పేమెంట్స్ యాప్ లో రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను తీసుకోస్తామని ప్రకటించారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీస్ లిమిటెడ్ ప్రకారం భీమ్ యాప్ లో రుణాలు, పింఛన్ పథకాలు, బీమా, ఇన్వెస్ట్మెంట్ అప్షన్లను అందుబాటులోకి వృద్ధి మరింత పెరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ రంగంలో ఇప్పటికే గట్టి పోటీ ఉంది. ఫోన్ పే, గూగుల్ పే తమ యాప్ లో అనేక సేవలు అందిస్తున్నాయి. వీటిని తట్టుకుని భీమ్ యాప్ మరింత ముందుకు వెళ్లాలంటే.. వినియోగదారులను మరింతగా ఆకర్షించాలని చెబుతున్నారు. దేశంలో యూపీఐ చెల్లింపులు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక యూపీఏ పేమెంట్లు ఇండియాలోనే జరుగుతున్నాయి. ప్రజలకు అనేక యూపీఐ యూపీఐ యాప్స్ రావడంతో పాటు రివార్డులు కూడా అందిస్తుండడంతో వాటిని వినియోగించేవారి సంఖ్య భారీగా ఉంది.

# ఒరాకిల్ షాకింగ్ నిర్ణయం 21 వేల మంది ఉద్యోగుల తొలగింపు,




భారతీయ టెక్ నిపుణుల పరిస్థితి ఏంటి టెక్ దిగ్గజం ఒరాకిల్ ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 21,000 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాల వైపు మళ్లుతున్న క్రమంలో ఈ భారీ లేఆఫ్స్ ప్రకటిస్తోంది. దీని ప్రభావం భారతీయ టెక్ నిపుణులపై నేరుగా పడనుంది. సాఫ్ట్‌వేర్ రంగంలో మ్యాన్యువల్ పనుల స్థానంలో ఆటోమేషన్ వచ్చేస్తుండటంతో, అటు విద్యార్థులు, ఇటు మిడ్-లెవల్ ప్రొఫెషనల్స్‌లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఈ పరిణామం భారత్‌లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ తో పాటు స్థానిక ఐటీ రంగాన్ని కూడా కుదిపేస్తోంది. ఖర్చు తగ్గించుకోవడానికి చాలా కంపెనీలు కోడింగ్, టెస్టింగ్ కోసం ఏఐ టూల్స్‌ను వాడుతున్నాయి. దీంతో పాత పద్ధతుల్లో నియామకాలు చేపట్టే విధానానికి స్వస్తి పలికి, భారతీయ కంపెనీలు తమ హైరింగ్ మోడల్స్‌ను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒరాకిల్ ఏఐ లేఆఫ్స్: ఇండియన్ ఐటీ ఫ్రెషర్ల పరిస్థితి ఏంటి? ప్రస్తుతం మిడ్-లెవల్ మేనేజర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కంపెనీలు ఇప్పుడు భారీ టీమ్స్ కంటే, ఆటోమేషన్ సాయంతో పనిచేసే చిన్న టీమ్స్‌కే ప్రాధాన్యత ఇస్తున్నాయి. మరోవైపు, ఈ ఏడాది క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఫ్రెషర్లకు ఆఫర్లు భారీగా తగ్గాయి. కొన్ని కంపెనీలు గతంలో ఇచ్చిన ఆఫర్లను కూడా వెనక్కి తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ట్రెండ్ దేశవ్యాప్తంగా ఉన్న యువ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతోంది. ఉద్యోగ విభాగం వృద్ధి అవకాశం అవసరమైన నైపుణ్యం మీజాజూం భారీ డిమాండ్ మోడల్ డిప్లాయ్‌మెంట్ మ్యాన్యువల్ టెస్టింగ్ తగ్గుతోంది బేసిక్ ఆటోమేషన్ డేటా గవర్నెన్స్ నిలకడగా ఉంది కాంప్లయన్స్ టూల్స్ టెక్ నిపుణులు ఇప్పుడు ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్ లేదా మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ (మీజాజూం) వంటి విభాగాలపై దృష్టి పెట్టడం మంచిది. లేఆఫ్స్ జరుగుతున్నా, ఈ రంగాల్లో మాత్రం అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే డేటా గవర్నెన్స్, ఏఐ ఎథిక్స్ వంటి అంశాలకు గ్లోబల్ కంపెనీల్లో ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ ట్రెండ్స్‌ను అర్థం చేసుకుంటే, సంక్షోభ సమయంలోనూ సరైన కంపెనీలను ఎంచుకోవడం సులభమవుతుంది. +జజ నియామకాలు: మిడ్-లెవల్ ఉద్యోగులు ఏం చేయాలి? మారుతున్న కాలానికి అనుగుణంగా కెరీర్‌ను కాపాడుకోవాలంటే అభ్యర్థులు వేగంగా స్పందించాలి. వెంటనే మీ రెజ్యూమ్‌లో ఏఐ టూల్స్ నైపుణ్యాలను చేర్చండి. జీసీసీ రంగంలో నెట్‌వర్కింగ్ పెంచుకోవడం ద్వారా బయటకు తెలియని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఏఐ సిస్టమ్స్‌ను పర్యవేక్షించే ఉద్యోగాలపై దృష్టి పెడితే కెరీర్ పరంగా దీర్ఘకాలంలో స్థిరంగా ఉండొచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో 'రీస్కిల్లింగ్' (కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం) ఒక్కటే మార్గమని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఉద్యోగాల కోత బాధాకరమే అయినా, స్పెషలైజ్డ్ టెక్ రంగాల్లో కొత్త అవకాశాలు పుట్టుకొస్తున్నాయి. ప్రపంచస్థాయిలో పోటీ పడాలంటే భారతీయ టాలెంట్ ఏఐ ప్రపంచానికి అలవాటు పడాలి. ఈ మార్పులను స్వీకరిస్తేనే భవిష్యత్తులో మరింత పటిష్టమైన కెరీర్ సాధ్యమవుతుంది.

# హైదరాబాద్ లో గజానికి రూ.56 వేలే

## హెచ్ఎండీఏ ప్లాట్లకు భారీ డిమాండ్..!

హైదరాబాద్ లో రియాల్ ఎస్టేట్ భూం క్రమంగా ఊపందుకుంటోంది. తాజాగా హెచ్ఎండీఏ పరిధిలో అధికారులు వేలం నిర్వహించారు. బోడుప్పల్ శివారు మేడిపల్లిలో 68 ప్లాట్ల అమ్మకానికి అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ఈ వేలానికి కొనుగోలుదారుల నుంచి మంచి డిమాండ్ వచ్చింది. ఈ వేలంలో చదరపు గజానికి రూ.45 వేలు నిర్ణయించి వేలం నిర్వహించారు. దీంతో చాలా మంది వేలంలో పాల్గొన్నారు. హెచ్ఎండీఏ భూములకు అన్ని పత్రాలు ఉంటాయి. వివాదాలు లేని ల్యాండ్, క్లియర్ టైటిల్స్ ఉండడంతో చాలా మంది ఈ వేలంలో పాల్గొన్నారు. ఈ 68 ప్లాట్లలో కొన్ని 231. 66 చదరపు గజాలు ఉండగా.. మరికొన్ని 643 చదరపు గజాలు ఉన్నట్లు అధికారులు వివరించారు. 68 ప్లాట్లలో ఐదింటికి వేలం నిర్వహించలేదు. కొన్ని కారణాల వల్ల వీటికి వేలం నిర్వహించలేదని అధికారులు చెప్పారు. త్వరలోనే వీటికి కూడా ఈ-వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ- వేలం నిర్వహించన ప్లాట్లకు భారీగా ధర పలికింది. అత్యధికంగా చదరపు గజానికి రూ.80 వేలు పలికినట్లు అధికారులు తెలిపారు. యావరేజిగా చదరపు గజానికి రూ.56,260 వచ్చినట్టు అధికారులు వివరించారు. 63 ప్లాట్ల వేలం వేయడం ద్వారా హెచ్ఎండీఏకు రూ.120 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిసింది. కాగా హైదరాబాద్ గత కొద్ది రోజులు రియాల్ ఎస్టేట్ కాస్త స్తబ్దుగా ఉంది. అయినప్పటికీ సామాన్యులు కొనలేని స్థితికి భూముల ధరలు కానీ, ఇళ్ల ధరలు కానీ ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోనే 900 ఎస్ఎఫ్టీ డబుల్ బెడ్ రూం అపార్ట్ మెంట్ కు రూ.60 నుంచి రూ.70 లక్షలు చెబుతున్నారు. ఇక సిటీలో ఉన్న అపార్ట్ మెంట్లు రూ.కోటికి పైనే ఉన్నాయి. మరోపక్క హైదరాబాద్ కొత్త కంపెనీలు రాబడం, ఉన్న కంపెనీలు తమ కార్యకలాపాలు విస్తరించడంతో భూములకు భారీగా డిమాండ్ పెరుగుతోంది. మూడు వారాల క్రితం రాయదుర్గంలో ఇవాళ టీజీఐఐసీ భూములకు వేలం నిర్వహించింది. ఈ వేలం భూమికి రికార్డ్ స్థాయిలో ధర పలికింది. ఎకరం ధర ఎకంగా రూ.204 కోట్లు పలికిన సంగతి తెలిసిందే. రాయదుర్గంలో ప్లాట్ నంబర్ -4కు చెందిన 5 ఎకరాల 9 గుంటల భూమికి టీజీఐఐసీ వేలం నిర్వహించగా.. ఈ భూములను వంశీరామ్ బిల్డర్స్ దక్కించుకుంది. ఇందుకు గానూ ఎకరానికి రూ.204 కోట్లు చెల్లించింది. ఈ వేలం వేయి కోట్లకు పైగా ఆదాయం లభించింది. ప్రస్తుతం రాయదుర్గం ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నగరం శివారు ప్రాంతాలు, చుట్టుపక్కల హెచ్ఎండీఏ అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా యాక్సెంచర్ కంపెనీ హైదరాబాద్ లో దాదాపు 1 మిలియన్ చదరపు అడుగుల కమర్షియల్ స్థలాన్ని 10 సంవత్సరాల పాటు లీజుకు తీసుకుంది. ఇందుకు రూ. 1000 కోట్ల అద్దె చెల్లించనుంది. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో అపర్ణ ఐటీ హబ్ ఎల్ఎల్పీ యాజమాన్యంలోని అపర్ణ టెక్నోపాలసీస్ వాణిజ్య భవన సముదాయంలో ఈ స్థలం అద్దెకు తీసుకున్నారు. ఈ కమర్షియల్ సముదాయంలో బ్లాక్ ఏ 1 నుంచి 11 అంతస్తుల వరకు.. బ్లాక్ బీ లో 2 నుంచి 11 అంతస్తుల వరకు విస్తరించి ఉన్నాయి.



# ఇన్వెస్టర్లకు పండుగ చేయనున్న అద్విత్ జువెల్స్

## గ్రే మార్కెట్ లో దూసుకెళ్తున్న షేర్లు..!





నగల తయారీ, అమ్మకాల కంపెనీ అద్విత్ జువెల్స్ కంపెనీ ఐపీఓ ఈ రోజుతో ముగిసింది. ఈ ఐపీఓకు భారీ స్పందన వచ్చింది. ఈ ఐపీఓ 210 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ కోటాలో 91.25 రెట్లు, ఎన్ఐఐఎస్ కోటాలో 534.53 రెట్లు, క్యూఐబీఎస్ కోటాలో 174.98 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అయింది. గ్రే మార్కెట్ లో అద్విత్ జువెల్స్ షేర్లు ప్రీమియంలో ట్రేడ్ అవుతున్నాయి. అద్విత్ జ్యువెల్స్ షేర్లు 44 శాతానికి పైగా పెరిగినట్లు చూపిస్తున్నారు. ఐపీఓ ప్రైస్ కంటే రూ.61 ఎక్కువగా చూపిస్తుంది. ఇదే స్థాయిలో ఉంటే ఇది 44.20 శాతం లిస్టింగ్ లాభాన్ని సూచిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే మిగతా ఐపీఓలకు ఇంత డిమాండ్ రాలేదు. కాగా అద్విత్ జువెల్స్ షేర్లు జూన్ 29న కేటాయించనున్నారు. రీఫండ్, షేర్ల జమ జూన్ 30న జరుగుతుంది. జూలై 1న అద్విత్ జ్యువెలర్స్ బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ కానున్నాయి. కాగా ఒక్కో షేరు ధరను రూ.130 నుంచి రూ.138 గా నిర్ణయించారు. ఇందులో పెట్టుబడి పెట్టాలంటే కనీసం ఒక లాట్ అయిన కొనుగోలు చేయాలి. ఒక్క లాట్ కు రూ. 13,800 పెట్టుబడి పెట్టాలి. ఒక లాట్ లో 100 షేర్లు ఉంటాయి. జైపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ఆభరణాల తయారీ సంస్థ, కొత్త ఈక్విటీ షార్ల జారీ ద్వారా రూ.165.16 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 49.52 కోట్లను సమీకరించింది. ఇందులో మ్యూచువల్ ఫండ్లు కూడా ఉన్నాయి. ఈ కంపెనీపై బ్రోకరేజ్ సంస్థలు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అద్విత్ జువెల్స్ ను 2019లో స్థాపించారు. ఈ కంపెనీ రాంభాజో అనే బ్రాండ్ తో చేతితో తయారు చేసిన కుందన్, పోల్కి, వజ్రాలు, స్టడెడ్ ఆభరణాలు విక్రయిస్తుంది. అద్విత్ జువెల్స్ ఎక్కువగా బీ2బీ(బిజినెస్ టూ బిజినెస్) వ్యాపారం చేస్తోంది. ఆర్డర్‌పై ప్రత్యేకంగా తయారుచేసే ఆభరణాల ద్వారా దీ2జ(బిజినెస్ టూ కస్టమర్) వినియోగదారులకు కూడా సేవలు అందిస్తుంది. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు బాగుండడంతో పాటు త్వరలోనే పెద్ద ఐపీఓలు అయిన జియో, ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ వస్తుండడంతో అందరి దృష్టి ఐపీఓలపై పడింది. ఐపీఓలో షేర్లు అలాట్ కావాలంటే ఒకరి డీమ్యాట్ ఖాతా నుంచి కాకుండా మల్టీపుల్ డీమ్యాట్ ఖాతాల నుంచి ఐపీఓకు దరఖాస్తు చేసుకుంటే షేర్లు అలాట్ అయ్యే అవకాశం ఉంది.

# వాటర్‌వేస్ లీజర్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగింపు ఇన్వెస్టర్లు ఈ తప్పులు చేయకండి!

## వాటర్‌వేస్ లీజర్ టూరిజం ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది.




భారతీయ క్రూయిజ్ రంగంలో ఈ అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఇన్వెస్టర్లు క్యూ కడుతున్నారు. ఒక్కో షేరు ధర రూ. 769 నుంచి రూ. 808 మధ్య ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు సాయంత్రం గడువు ముగిసేలోపు తమ బిడ్లను సిస్టమ్‌లో నమోదయ్యేలా చూసుకోవాలి. ఐపీఓ అలాట్‌మెంట్ అనేది కేవలం బిడ్ ధరపైనే ఆధారపడి ఉండదు. రిటైల్ ఇన్వెస్టర్లు తమ బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా యూపీఐ మ్యాండేట్‌లను వెంటనే వెరిఫై చేసుకోవాలి. మీ పాన్ కార్డ్, డీమ్యాట్ వివరాల్లో ఏవైనా తేడాలుంటే అప్లికేషన్ రిజెక్ట్ అయ్యే ప్రమాదం ఉంది. మార్కెట్ ముగిసేలోపు మీ స్టాక్ బ్రోకర్ యాప్‌లో స్టేటస్‌ను ఒకసారి చెక్ చేసుకోండి. వాటర్‌వేస్ లీజర్ (కార్డెలియా క్రూయిజెస్) ఐపీఓ: వృద్ధి అవకాశాలు ఎలా ఉన్నాయిదేశీయ పర్యాటక రంగంలో ఈ మెయిన్‌బోర్డ్ ఐపీఓ ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. కేవలం ఒకే ఒక్క షిప్‌తో ప్రయాణాన్ని మొదలుపెట్టిన కార్డెలియా క్రూయిజెస్, ఇప్పుడు కోట్ల రూపాయల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కరోనా కష్టాలను అధిగమించి మరీ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఈ విస్తరణ ఇన్వెస్టర్లకు దీర్ఘకాలంలో ఎలాంటి లాభాలను తెచ్చిపెడుతుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. క్రూయిజ్ వ్యాపారంలో లాభాలతో పాటు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. సీజన్‌ను బట్టి ప్రయాణికుల సంఖ్య మారడం, ఇంధన ధరల పెరుగుదల వంటివి లాభాలపై ప్రభావం చూపుతాయి. అలాగే అంతర్జాతీయ రూట్లలో కరెన్సీ హెచ్చుతగ్గులు కూడా ఇబ్బంది కలిగించవచ్చు. పెట్టుబడి పెట్టే ముందు ఈ రిస్క్‌లను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. వాటర్‌వేస్ లీజర్ (కార్డెలియా క్రూయిజెస్) ఐపీఓ అలాట్‌మెంట్ టైమ్‌లైన్‌బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత అందరి దృష్టి అలాట్‌మెంట్ స్టేటస్‌పైనే ఉంటుంది. రిజిస్ట్రార్ రేపు (జూన్ 26) షేర్ల కేటాయింపును ఖరారు చేస్తారు. ఇన్వెస్టర్లు రిజిస్ట్రార్ వెబ్‌సైట్ లేదా తమ స్టాక్ బ్రోకర్ ప్లాట్‌ఫామ్‌లో స్టేటస్‌ను చెక్ చేసుకోవచ్చు. షేర్లు అలాట్ అయిన వారికి రెండు పనిదినాల్లోగా అవి డీమ్యాట్ ఖాతాల్లోకి వస్తాయి. హాస్పిటాలిటీ స్టార్టప్‌ల విభాగంలో వాటర్‌వేస్ లీజర్ టూరిజం ఐపీఓ ఒక సాహసోపేతమైన అడుగు. ట్రావెల్ బిజినెస్‌లో ఇదొక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసే అవకాశం ఉంది. మీరు ఇప్పటికే అప్లై చేసి ఉంటే, మీ బ్యాంక్ అకౌంట్‌లో ఫండ్ బ్లాక్ మెసేజ్‌ను గమనిస్తూ ఉండండి. ఒకే ఒక్క షిప్‌తో మొదలై స్టాక్ మార్కెట్ వరకు చేరిన ఈ ప్రయాణం నిజంగా విశేషమే.



## నిజ జీవిత కథతో 'ఇట్స్ లైఫ్ బ్రో'.. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన హీరో నితిన్!

కేఎం అలియాస్ కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టి జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఇట్స్ లైఫ్ బ్రో' ఫస్ట్ లుక్ విడుదలైంది. ప్రామిసింగ్ హీరో నితిన్ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కేఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కృష్ణ మోహన్ సల్లగుండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సోమశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథ, కథనాలతో ఎమోషనల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రూపొందుతోందని దర్శకుడు తెలిపారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ భావోద్వేగ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంటుందని, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టితో పాటు రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, అంబటి శ్రీనివాస్, దేవి ప్రసాద్, కిరీటి, త్రిశూల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే ఇ.రాజయ్య అందించగా, చైతన్య సినిమాటోగ్రఫీ, సాహిత్య సాగర్ సంగీతం, సత్య గిద్దుటూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది.

## డెడ్లీ డాక్టర్‌గా రజనీకాంత్.. 'ధర్మన్' టైటిల్ మేకింగ్ వీడియో విడుదల



అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో రజనీకాంత్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి అభిమానులను ఫిదా చేస్తున్నాయి. డాక్టర్ కోట్‌లో స్టెతస్కోప్‌తో, సీరియస్ లుక్‌లో తలైవా లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యాయం కోసం ఏ స్థాయికైనా వెళ్లే డాక్టర్‌గా రజనీకాంత్ ఈ సినిమాలో కనిపిస్తారని టాక్. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'ధర్మన్' త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రజనీ మార్క్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్‌తో పాటు సామాజిక అంశాలను టచ్ చేసే కథతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.





## ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!


అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

## ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'.. తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.




## రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

### 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.